

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు

సోమవారం

10 నవంబర్ 2025 పేజీలు : 08

## పేదలకు అండగా..
# సీఎం సహాయనిధి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 21మందికి మంజూరైన రూ.15లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధరరెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితోపాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి లేఖలు పంపించిన నెల రోజుల లోపే వాటిని మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి రూరల్ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు జలదంకి సుధాకర్, మన్నెం పెంచల నాయుడు, మన్నేపల్లి రఘు, షంషుద్దీన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిటీ ప్రజలకు 'గుడ్‌న్యూస్' చెప్పిన
# మంత్రి నారాయణ

- నెల్లూరు చింతారెడ్డిపాలెం క్రాస్ వద్ద హైవేపై అండర్ పాస్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్
- రూ.121 కోట్లతో నిర్మాణానికి ఆమోదం తెలిపిన ప్రభుత్వం
- మంత్రి చొరవతో ఎన్నో ఏళ్ల నాటి కల నేడు సాకారం
- ఆనందం వ్యక్తం చేస్తున్న నెల్లూరు సిటీ ప్రజలు

**చింతారెడ్డిపాలెం క్రాస్ వద్ద జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలకు ఇక చెక్**

*నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :*

ఎన్నో ఏళ్ల నాటి ప్రజల కలను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సాకారం చేస్తున్నారు. నిరంతర కృషికి ఆ ప్రాంతవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. నెల్లూరు ప్రజలకు మంత్రి నారాయణ గుడ్‌న్యూస్ చెప్పారు. నెల్లూరులో ట్రాఫిక్‌కు ప్రధాన సమస్యగా ఉన్న చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డుకు మంత్రి చొరవతో మోక్షం లభించింది. ఈ ప్రాంతంమీదుగా నేషనల్ హైవేతోపాటు నెల్లూరు నుండి పలు గ్రామాలకు వెళ్లేందుకు ప్రధాన మార్గం కావడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో పాటు అప్పుడప్పుడు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గమనించిన మంత్రి నారాయణ ఈ ప్రాంతంలో హైవేపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చించారు. మంత్రి నారాయణ చూపిన చొరవతో ఏళ్ల నాటి కల త్వరలో సహకారం కానుంది. చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏకంగా

-మిగతా 2లో



## సర్వేపల్లిలో జోరుగా..
# కోటి సంతకాల సేకరణ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం చెముడుగుంట గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ.. వైసీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. బాణాసంచా కాల్పులతో, నినాదాలతో చెముడుగుంట గ్రామం హోరెత్తింది. కాకాణికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేయించారు. సర్వేపల్లిలో రోజు రోజుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది. అనంతరం కాకాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోవిడ్ లాంటి విపత్తుల పరిస్థితులలో ప్రభుత్వ ఆసుపత్రులు సమర్థవంతంగా పనిచేసే ప్రజల ప్రాణాలను కాపాడాయన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు వైద్యం అందాలనే ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి 17 కొత్త మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారన్నారు. పేద కుటుంబాలకు వైద్య విద్యతోపాటు మెడికల్ కళాశాలకు అనుసంధానంగా ఏర్పాటు స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ప్రజల సొత్తు అయిన మెడికల్ కళాశాలలను చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు నిర్ణయం తీసుకున్నాడన్నారు. చంద్రబాబు తీసుకున్న

-మిగతా 2లో

## కార్యదర్శులు విధి నిర్వహణలో
# చురుగ్గా ఉండాలి

**కమిషనర్ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పట్టణ ప్రణాళిక విభాగంతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయ

-మిగతా 2లో

# గిరిజనులకు ఆరోగ్య గుర్తింపు కార్డులు అందజేత




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజన్, కోడూరుపాడు గిరిజన కాలనీలో సింహపురి వైద్య సేవా సమితి అధ్వర్యంలో గిరిజనలకు ఉచిత వైద్యం అందించేందుకు, ఆరోగ్య గుర్తింపు కార్డులను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధరరెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో అన్ని గిరిజన కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలని ఆరోగ్య గుర్తింపు కార్డులను అందజేస్తున్నామన్నారు. ప్రతి గిరిజన కుటుంబం కూడా ఈ కార్డులను తీసుకుని, ఉచిత వైద్యం పొందాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు సింహపురి వైద్య సేవా సమితికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, జై భారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్, శ్రీనివాసులు, టిడిపి కో క్లస్టర్ ఇంచార్జ్ తంబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల పోరాటం మరింత ఉధృతం : కాకాణి పూజిత

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, ఈనెల 12వ తేది వైసీపీ చేపట్టనున్న ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్‌ను సర్వేపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ఆవిష్కరించారు. ఈనెల 12న చేపట్టనున్న ర్యాలీలలో ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాలతో పాటు, సర్వేపల్లి నియోజకవర్గంలో కూడా ఈనెల 12వ తేదీ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజా ఉద్యమ ర్యాలీని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అనుకున్న దానికంటే ఎక్కువ స్పందన ప్రజల నుండి లభించిందన్నారు. ప్రజా సొత్తును కాజేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న భావన ప్రజల్లో కలగడంతో స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొంటున్నారన్నారు. ప్రజలు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై స్పష్టమైన వ్యతిరేకత కనబరుస్తు న్నా.. చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే పూర్తి చేసి, ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా చూడాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ఏ సంక్షేమ పథకం అమలు చేయలేకపోయినా, జగనన్న కష్టపడి రాష్ట్రానికి తీసుకొని వచ్చిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపి, ప్రజల కోసం ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై జగనన్న పిలుపు మేరకు స్పందించి, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునేంతవరకు పోరాటాన్ని అందరం కలిసి మరింత ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు.



## సిటీ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

రూ.121 కోట్ల నిధులను మంజూరు చేయించి చింతారెడ్డి పాలెం క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీంతో మంత్రి నారాయణ చెప్పిన గుడ్ న్యూస్‌కి నెల్లూరు నగరవాసులతోపాటు ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. నారాయణ సార్.. చెప్పాడంటే చేస్తారంతే.. అంటూ ప్రజలు అభిప్రాయపడ్డారు. చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడితే ప్రమాదాల నివారణతో పాటు రాకపోకలకు అలువుగా ఉంటుందని ఈ ప్రాంతవాసులు కృతజ్ఞతాభావంతో ఆనందం వ్యక్తం చేశారు. దీంతో ఏళ్ల నాటి తమ కలను సహకారం చేస్తున్న మంత్రికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## కార్యదర్శులు విధినిర్వహణలో
# చురుగ్గా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులతో కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన ఐపిఎల్పి అప్లికేషన్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయం ముగిసినా కూడా అప్లికేషన్లు క్లోజ్ చేయని కారణంపై వివరణలు అడిగారు. ఎల్ఆర్ఎస్ పథకంపై సంబంధిత ఏ.సి.పిలు పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేదని కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు ఎల్ఆర్ఎస్ పథకం అమలు పై దృష్టి సారించి 100శాతం లే అవుట్ల క్రమబద్ధీకరణ జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలు కోసం సంబంధిత సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం నుంచి వివరాలను తీసుకొని అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణ చర్యలను చేపట్టాలని వార్డు ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలు కోసం నియమించిన ప్రత్యేక సిబ్బంది నుంచి సహాయ సహకారాలు, ఇతర వివరాలను పొంది పథకం పూర్తిస్థాయిలో అమలయ్యేలా ప్లానింగ్ కార్యదర్శులు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు వార్డు సచివాలయ కార్యదర్శులు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని, విధుల నిర్వహణలో చురుకుగా మెలగాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, సిటీ ప్లానర్లు వేణు, మురళీ, టిపిబిఓలు, ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో జోరుగా.. కోటి సంతకాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాష్ట్రానికి రాజ్యాంగాధినేత అయిన గవర్నర్‌కు ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను అందించి, ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. చంద్రబాబు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటూ ప్రజలకు సూపర్ సిక్స్ హామీలిచ్చి అమలు చేయకుండా, మోసం చేశాడన్నారు. జూన్ 2024 నుండి సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మొదటి సంవత్సరం ప్రజలకు అమలు చేయకుండా ఎగ్గొట్టాడన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పథకాలకు పేర్లు మార్చి ప్రజలను మభ్యపెట్టడం తప్ప, చంద్రబాబు మార్క్ ఉన్న ఒక్క పథకమైనా అమలు చేశాడా ! అని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం ఉచిత బస్సు పథకం ద్వారా జీవనోపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు చేయూత అందించకుండా, మొక్కుబడిగా వ్యవహరించాడన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతులకు అవసరమైన మేర యూరియా అందించకుండా, పరిమితి విధించి, యూరియా కార్డులు పంచిన ఏకైక దౌర్భాగ్య ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమన్నారు. రైతులకు ఎకరాకు మూడు బస్తాల యూరియా ఇస్తామని, యూరియా కార్డులు ప్రభుత్వం పంచడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని రైతాంగానికి అవసరం మేర యూరియా అందించే బాధ్యత నాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో అక్రమ కేసులు పెట్టడం, దోచుకోవడం తప్ప, రాష్ట్ర ప్రజల గురించి ఆలోచన చేసే పరిస్థితిలో లేదన్నారు. నాలుగు సార్లు ఓడినా, సర్వేపల్లి ప్రజలు గెలిపించిన




సోమిరెడ్డి ప్రజల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సమస్యలపై సోమిరెడ్డి దగ్గరకు వెళ్లితే.. ప్రజలను తిట్టడం, అసభ్య పదజాలంతో తూలాడటం తప్ప పరిష్కారం దొరకడం లేదన్నారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఆగడాలతో సొంత పార్టీ నాయకులకే దిక్కు లేకుండా పోయిందన్నారు. సోమిరెడ్డి నిత్యం ఇసుక, మట్టి, బూడిద, గ్రావెల్ దోచుకునే ఆలోచనలో ఉన్నాడన్నారు. గొలగమూడి సంత నిర్వాహకుల నుండి ప్రతినెల 5 లక్షల రూపాయలు సోమిరెడ్డి కొడుకు వసూలు చేస్తున్నాడన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా, ఒక ఎమ్మెల్యేగా సర్వేపల్లిలో బూడిద తరలించే ఒక్కో బంకర్‌కు 300 రూపాయలు చొప్పున సోమిరెడ్డి ముఠా దారి దోపిడీ చేస్తున్నారని బంకర్ల డ్రైవర్లు వాపోతున్నారన్నారు. పామాయిల్ ట్యాంకర్ల నుండి ఒక్కో ట్రిప్పుకు 20 వేలు వసూలు చేస్తున్నారని సొంత పార్టీ నాయకులే మీడియా ముందు బాధపడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు 4 లక్షల రూపాయలు సోమిరెడ్డి డిమాండ్ చేశాడని, 4 లక్షల రూపాయలు చెల్లించాలంటే తన రక్త మాంసాలు అమ్ముకోవాలని మీడియా ముందు బాధపడిన కూటమి పార్టీకి చెందిన నాయకుడి వీడియోను ఫార్వర్డ్ చేసినందుకు పోలీసులు నాపై కేసులు పెట్టారన్నారు. డబ్బులు డిమాండ్ చేసిన సోమిరెడ్డిపై కేసు కట్టాల్సిన పోలీసులు, నాపై కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వపు నియంతృత్వ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రశాంతంగా ఉండే సర్వేపల్లిలో ఇష్టారాజ్యంగా దోచుకుంటూ, ప్రశ్నించే దళితుల గొంతులు కోస్తూ దుర్మార్గపు పాలనను సోమిరెడ్డి ప్రజలకు అందిస్తున్నాడన్నారు. కాకుటూరులోని దేవుని భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల దారి కోసం కోటి రూపాయలకు సోమిరెడ్డి అమ్ముకున్నాడన్నారు. వెంకటాచలం మండల కేంద్రంలో 20 సెంట్ల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు సోమిరెడ్డి స్కెచ్ వేశాడన్నారు. గ్రామానికి సంబంధించిన భూమిని కొట్టేయడానికి గ్రామ పంచాయతీ తీర్మానం అవసరం పడిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా మందల రాజేశ్వరమ్మ పంచాయతీ తీర్మానం ఇచ్చేందుకు అంగీకరించలేదన్నారు. సోమిరెడ్డి గ్రామ కంఠం భూమిని కాజేసేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చి, రాజేశ్వరమ్మను తొలగించి ప్రత్యేకాధికారిని నియమించి, భూమిని కొట్టేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాడన్నారు. సర్వేపల్లిలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల తోపాటు, దేవుని భూములను కూడా సోమిరెడ్డి, తెలుగు దేశం నాయకులు వదలడం లేదన్నారు. సోమిరెడ్డి అవినీతి చిట్టా విప్పితే చర్చించుకోవడానికి రోజులు చాలవన్నారు. సర్వేపల్లిలో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కుంటుపడింది.. సోమిరెడ్డి మాత్రం దోపిడీలో బిజీ బిజీగా ఉన్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక పోకడలపై పోరాటం చేస్తున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి, చంద్రబాబు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిరసిస్తూ, జగనన్నపై ఉన్న అభిమానాన్ని చూపిస్తున్నారన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేసి, నాకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మంత్రి సారధ్యంలో ప్రగతిపట్టాలపై పరుగులు తీస్తున్న అభివృద్ధి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి విషయంలో గత 10సంవత్సరాలుగా పడకేసి ఉండగా ఏడాదిన్నర క్రితం ఎమ్మెల్యేగా ఎన్నికైన దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అమిత వేగంగా ప్రగతిని పట్టాలెక్కించి పరుగులు తీయిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే సంక్షేమంతోపాటు అనూహ్యంగా సమాంతరంగా అభి వృద్ధి సాధిస్తున్నారు. గతంలో రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా వ్యవహరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికశాఖామాత్యులుగా వ్యవహరించారు. అప్పట్లో ఆత్మకూరు నియోజక వర్గానికి దాదాపు 2500కోట్ల రూపాయల నిధులు సాధించి అనేక రహదారులు, వంతెనలు, భవనాలు నిర్మించడంతోపాటు ప్రాంతీయవైద్యశాలను, ప్రభుత్వ పాలిటెక్నిక్‌ను, రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కస్తూర్బాపాఠశాలలు, ఆదర్శపాఠశాలలు, ఐటిఐలు సాధించారు. ఆత్మ కూరులో అభివృద్ధికి చిహ్నం ఆనం అనే నానుడి జనాల్లో బలంగా నాటుకు పోయింది. 2024 ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున అభ్యర్థికాగానే వైసిపి బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత వచ్చారు. ఆయన ఇక్కడ ప్రాతినిద్యం వహిస్తే ప్రగతి పరుగులు తీస్తుందని అందరూ విశ్వశించి అనూహ్యంగా అన్నివర్గాలు ఆయనకు బాసటగా నిలిచి విజయం కట్ట బెట్టారు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక సీనియర్‌గా, గతంలో అనేక మంత్రిత్వశాఖలు నిర్వహించిన నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తించి ఆయనకు దేవాదాయమంత్రిగా ఎంపిక చేశారు. ఆయన పదవి చేపట్టి ఏడాదిన్నర కాగా తన రాజకీయ, పాలనానుభవంతో ముఖ్యమంత్రి సాన్నిహిత్యంతో, సహచరమంత్రుల సహకారంతో ఆత్మకూరు అభివృద్ధికి కంకణదారుడయ్యారు. టిడ్కో గృహాల్లో రామాలయాన్ని సాధించారు. పంచా యతీరాజ్ అతిధిగృహానికి 1.7కోట్ల రూపాయల నిధులు సాధించి శంఖు స్థాపన గావించగా పనులు జరుగుతున్నాయి. ఆర్‌అండ్‌బి అతిధిగృహం నిర్మాణం నిలిచిపోయి ఉండగా నిధులు సాధించి పూర్తిచేయించి ప్రారంభిం పజేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో తాగునీరు, రోడ్డు, డ్రైనేజిలకు దాదాపు 65కోట్ల రూపా యలు సాధించారు. నిలిచిపోయి ఉన్న సోమశిల హైలెవెల్‌కెనాల్ నిర్మాణాలు, సోమశిల ప్రాజెక్టు ఆఫ్రాన్‌పనులకు నిధులు అధికంగా సాధించి ప్రారంభిం పజేశారు. నియోజకవర్గంలో సిమెంటురోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలను ఉపాధిహామీపథకం ద్వారా మంత్రి ఆనం సాధించగా ఇప్పటికే అనేక రోడ్ల నిర్మాణాలు పూర్తికాగా పలురోడ్లు నిర్మాణంలో ఉన్నాయి. చెరువులు, కాలువల అభివృద్ధికి దాదాపు 100కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆత్మకూరులో ఆయన మంజూరు చేయించిన 100పడకల హాస్పిటల్ ఆయన ప్రతిపాదన,కృషితో జిల్లా వైద్యశాలగా అప్‌గ్రేడ్ కాగా అన్నీ వసతులు సమకూర్చలేదని ముఖ్యమంత్రి, వైద్యశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళి 300పడకల హాస్పటల్‌గా అభివృద్ధి చేసేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ అతికొద్ది సమయంలోనే ముఖ్యమంత్రిని 2దపాలు ఆత్మకూరు నియోజకవ ర్గానికి రప్పించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టడంతోపాటు పలు హామీలు పొందారు. ఐదారు మంది మంత్రులను ఆత్మకూరుకు రప్పించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆత్మకూరుకు రప్పించి నారంపేటవద్ద పారిశ్రా మిక పార్కును ప్రారంభింపజేయడంతో అనేక పరిశ్రమాలు ఇక్కడ ఏర్పాటు కు అవకాశం ఏర్పడడంతోపాటు ముఖ్యమంత్రి హామీ కూడా లభించింది. దాంతో పరిశ్రమలు రాగవలన్న విశ్వాసం, వేలాదిమంది నిరుద్యోగయువతకు ఉద్యోగావకాశాలు లబించగలవన్న నమ్మకం జనాల్లో బలంగా ఏర్పడింది. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం నత్తనడకన ఉండగా మంత్రి ఆనం దృష్టిసారించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయగా ముఖ్యమంత్రి కూడా ఇటీవల ఆత్మకూరులో హామీ ఇచ్చారు. ఆత్మకూరు చెరువువద్ద సుందరీకరణకు, పట్టణం శివార్లలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపా దనలు సిద్ధం చేయించి ప్రభుత్వం నుండి నిధులు కోసం యత్నిస్తున్నారు. మంత్రి రామనారాయణరెడ్డి పట్టణ బైపాస్‌రోడ్డు విస్తరణ కు దాదాపు9కోట్ల రూపాయలు నిధులు సాధించగా టెండర్‌పూర్తయి పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు 130 దేవాలయాల అభివృద్ధికి దాదాపు 7కోట్లు, 10 విద్యాసంస్థల అభివృద్ధికి 1.03కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. గత 10సంవత్సరాలుగా ఆత్మకూరులో ఎలాంటి అభివృద్ధి లేకుండా ఉన్న విషయం తెల్సిందే కాగా గతంలో నారంపేట వద్ద ఒక పరిశ్రమ ఏర్పాటు అంటూ శిలాఫలకం వైసిపి ప్రభుత్వం వేసినా ఆ పరిశ్రమను అప్పటి ముఖ్యమంత్రి తమ స్వంత జిల్లా కడపజిల్లాకు తరలించుకోవడం తెల్పిందే కాగా రామనారాయణరెడ్డి నారంపేట పార్కును అభివృద్ధి చేయించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించి పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని సాక్షాత్తు ముఖ్యమంత్రితోనే హామీ ఇప్పించారు. అభివృద్ధిప్రధాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి ఈఏడాది కాలంలోనే చేస్తున్న కృషి, పట్టుదల, సంకల్పం, లక్ష్యం చూస్తుంటే ఆత్మకూరు అభివృద్ధిని గతంలో పరుగులు తీయించిన మంత్రి నేడు ప్రగతిని పట్టాలెక్కిస్తున్నారని, ఇక స్పీడందుకుం టుందని, అనూహ్యంగా ఆత్మకూరు అభివృద్ధి సాధ్యమవుతుందని సర్వత్రా భావిస్తున్నారు. ఆత్మకూరు మున్సి పాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాలు జనాలు ఆశించినదానికన్నా మరింతగా అభివృద్ధి సాధ్యమని అందరూ ఎంతో విశ్వాసంగా ఉన్నారు. ఆయన పార్టీపరంగా సభ్యత్వ నమోదు, ఇతర పార్టీ కార్యకలాపాల్లో ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతూ రాష్ట్రం లోనే ద్వితీయ స్థానంపొందారు. ఆయనకు దేవాదాయశాఖను ముఖ్యమంత్రి అప్పగించగా నిరంతరం పర్యటిస్తూ రాష్ట్ర అధికారులతో సమీక్షిస్తూ పలు సంస్కరణలు, నిర్ణయాలు తదితరాలతో ఆయన బాధ్యతలను 100శాతం నిర్వహించారన్న పరిస్థితి అటు ప్రభుత్వ అధినేత వద్ద రికార్డు అయిందని కూడా తెలుస్తోంది. ఏదేమైనా ఆత్మకూరు అభివృద్ధి అంటే ఆనంతో సాధ్యమన్న నానుడి నిజం కాగలదని సర్వత్రా భావిస్తున్నారు.

## ఆత్మకూరుకు విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్‌కాలేజీ మంజూరు

రాష్ట్రదేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు దల, ప్రత్యేక కృషితో ఆత్మకూరుకు విక్రమసింహపురి ఇంజనీరింగ్ కాలేజీ మంజూరైంది. ఈమేరకు విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ఆమోదం తెలి పారు. ఈ విద్యాసంవత్సరం నుండే అడ్మిషన్లు జరుగుతాయని చెబుతు న్నారు. మంత్రి ఆనం కృషితో ఈనియోజకవర్గానికి ప్రభుత్వ సాంకేతిక విద్యను అందించేలా విక్రమసింహపురి ఇంజనీరింగ్‌కాలేజి మంజూరైందని సర్వత్రా భావిస్తూ హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికే ఈకాలేజిలో ఇంజనీరింగ్ కళాశాలలో 300మంది విద్యా ర్థులతో బిటెక్‌కోర్సులు ఐదు విభాగాల్లో ప్రారంభానికి నారాలోకేష్ ఆమోదం తెలిపారు. ఎన్‌డిఏ ప్రభుత్వం తొలిఏడాదిలోనే ఎన్నికల సమయంలో, అనంతరం ముఖ్యమంత్రి హోదాలో ఆత్మకూరుకు విచ్చేసినపుడు ఆనం రామనారాయణరెడ్డి విన్నపం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన మేరకు విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజిని మంజూరు చేశారు. తాత్కాలికంగా ఈ కాలేజిని నెల్లూరులోని విఆర్‌ఏపిఎస్ కాలేజి భవనాల్లో తరగతులు నిర్వహిస్తారని, రెండేళ్ళలోపు ఆత్మకూరులో నూతన భవనాలు నిర్మించిన అనంతరం ఇక్కడ తరగతులు నిర్వహిస్థారని మంత్రి ఆనం పేర్కొన్నారు. విద్యారంగంలో మంత్రి ఆనం చొరవకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆత్మకూరు యువతకు తమ సొంత నియోజకవర్గం లోనే గుణా త్మకసాంకేతిక విద్య అందించేందుకు మార్గం ఏర్పడింది. ఆనం ముందస్తు దృష్టితో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాట ఏర్పాటుకానుంది. పేద, గ్రామీణ యువత ఇంజనీరింగ్ విద్యను అందుకునే అవకాశం ఏర్పడింది. యువత ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా విద్యారంగంలో అంకిత భావంతో మంత్రి ఆనం అడుగులు వేస్తున్నారు. ఆయన తీసుకుంటున్న నిర్ణ యాలు తదుపరి తరాలకు ఆదర్శంగా నిలవనున్నాయి. ఆత్మకూరునుండే టెక్నాలజీ మార్గంలో ఎంతోమంది యువత ముందుకు సాగేరోజు దరిచేరింది.

## నాడు 11 విద్యాసంస్థలు సాధించిన మంత్రి ఆనం

ఆత్మకూరు నియోజకవర్గంలో 2009లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఎన్నికై ఉమ్మడిఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా కొనసాగారు. ఆ సమయంలో రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో దాదాపు 2వేల కోట్లరూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధిప్రదాతగా పేరుగాంచారు. అప్పట్లో ఆత్మకూరు రెవిన్యూ డివిజన్, మున్సిపాలిటీ, ప్రాంతీయవైద్యశాల, మార్కెట్లు, అనేక కార్యాలయాల భవనాలు, పెన్నానదిపై అతిపెద్ద వంతెన, అనేక రోడ్లు, భవనాలు, వంతెనలు, సాగు,త్రాగునీటి పథకాలు సాధించారు. దాంతోపాటు ఆయన విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఈనియోజకవర్గానికి 11ప్రత్యేకవిద్యాసంస్థలను సాధించారు. నియోజకవర్గకేంద్రానికేకాకుండా మండలాలకు కూడా ఆయన ప్రత్యేక విద్యాసంస్థలు సాధించారు. ఆత్మకూరు పట్టణానికి ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్, ఒక ఎస్‌సి బాలికల గురుకుల పాఠశాలను సాధించగా ఈఏడాది ఒక బిసి గురుకులపాఠశాలను సాధించి దాన్ని కాలేజిగా కూడా అప్‌గ్రేడ్ చేయించారు. గతంలో ఈనియోజకవర్గంలోని ఏఎస్‌పే మండలానికి ఒక ఐటిఐ(హసనాపురం), ఒక మాడల్ హైస్కూల్,కాలేజి, ఒక కస్తూర్బాగాంధీబాలికల గురుకుల పాఠశాలను మంజూరు చేయించారు. మర్రిపాడు మండలానికి ఒక మాడల్‌హైస్కూల్,కాలేజి, నందవరంకు ఒక కస్తూర్బాస్కూల్‌ను మంజూరు చేయించారు. చేజర్లమండలానికి ఒక గురుకులబాలికల పాఠశాల (ఆదూరుపల్లి)ని మంజూరు చేయించారు. అనంతసాగరం మండలానికి ఒక వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ (సోమశిల)ను మంజూరు చేయించారు. సంగం మండలానికి ఒక ఐటిఐ మంజూరు చేయించారు. ఈ ఐటిఐకు భవనాలు లేకపోగా ఆనం రామనారాయణరెడ్డి మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా వ్యవహరిస్తుండగా ల్యాంకోగ్రూప్స్ చైర్మెన్ లగడపాటి రాజగోపాల్‌లో చర్చించి ఆయన సంగంలో నిర్మించిన పక్కాభవనాలను ఐటిఐకి ఇచ్చేలా ఒప్పించి ప్రభుత్వం వద్ద ఈ ఐటిఐ పేరు లగడపాటి వెంకట్రామానాయుడు ఐటిఐగా నామకరణం చేసేలా ప్రభుత్వం నుండి జవో కూడా తెప్పించిన రామనారాయణరెడ్డి ఆభవనాల్లో ఐటిఐ ప్రారంబించేందుకు నిర్ణయించారు. అన్నిరంగాలకు ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధి సాధిస్తూనే విద్యకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక ప్రత్యేక విద్యాసంస్థలను సాధించడం విశేషం. ఈపరిణామాలతో జనాలు ఆయనకు జేజేలు పలుకుతున్నారు.

## బీఎస్పీ ఉపాధ్యక్షులుగా ఎర్రగుంట, మారెళ్ళ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ ఆత్మకూరు మండల ఉపాధ్యక్షులుగా ఎర్రగుంట మురళీసాగర, మారెళ్ళ శ్రీనివాసులును నియమించారు. ఆదివారం జరిగిన బిఎస్‌పి సమావేశంలో ఈమేరకు వారిని నియమిస్తున్నామని పార్టీ జిల్లా సలహాదారు టి.కృష్ణ, చెన్నుపల్లి రామకృష్ణలు పేర్కొన్నారు. కృష్ణ వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ బలోపేతానికి, పటిష్టతకు నూతన ఉపాధ్యక్షులు కృషి చేయాలని ఆయన కోరారు. తమవంతుగా ఆత్మకూరు మండలంలో పార్టీలో అంకితభావంతో ఉంటూ పార్టీని బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధిగా కృషిచేస్తామని నూతన ఉపాధ్యక్షులుగా నియమితులైన మురళీసాగర, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బారసాల కార్యక్రమంలో టీడీపీ నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 14వవార్డు మున్సిపల్ కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్యయాదవ్ మనుమడి బారసాల కార్య క్రమంలో పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పెంచలయ్య యాదవ్ మనుమడి బారసాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, శివకోటారెడ్డి, మొలబంటి రాజశేఖర్, తెలుగుదేశం నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారంతా ఆ చిన్నారిని ఆశీర్వదించారు. బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో చిన్నారి బారసాల కార్యక్రమాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పొడమేకల ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అందరికీ కన్పించే వీవర్స్ కాలనీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పట్టణంనుండి నెల్లూరుపాళెం మార్గంలో ఉన్న వీవర్స్‌కాలనీ అనాదిగా సమస్యలతో సతమతమవుతున్నా పాలకులెవ్వరూ పట్టించుకోవడం లేదని వారంతా వాపోతున్నారు. ఈకాలనీ వరదల సమయంలో మాత్రం అందరికీ కన్పిస్తుంటుంది. ఇటీవల తుఫాన్, వరదల సమయంలో ఈకాలనీ నీటమునిగింది. దాంతో అధికారులు, ప్రజాప్రతినిధులు పరుగులుతీసి నానా హడావిడి చేశారు. లోతట్టు ప్రాంతంలో సరైన రోడ్లు, సూడుకాలనీలు నిర్మించాలన్న తలంపు లేకుండా ఏదో ఆ వరదలసమయంలో రెండురోజులు హడావిడి చేసి వెళుతుంటారని వారంతా నిష్టూరం వ్యక్తం చేస్తున్నారు. ఈకాలనీలో ఆక్రమణదారులు, రోడ్డువెంబడి వ్యాపారులు మాత్రం అధునాతన భవంతులు నిర్మించుకోగా చేనేత కార్మికులు మాత్రం గతంలో ప్రభుత్వం ఇచ్చిన చిన్నపాటి ఇళ్ళలో ఉంటుండగా ఆ ఇళ్ళు శిధిలావస్థకు చేరుకున్నాయని, మరమ్మత్తులు చేయించాలని వారు దశాబ్దాలతరబడి మొరపెట్టుకుంటున్నా పట్టించుకుంటున్న నాధుడే లేరు. పాతికేళ్ళ క్రితం అక్కడ చేనేత కార్మికులకు ప్రభుత్వం చిన్నపాటి గృహాలను మంజూరుచేయగా వారు నిర్మించుకున్నారు. ఆ చిన్న ఇళ్ళలో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న పరిస్థితిని గమనించిన అప్పటి ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా ఉంటూ ఆ సంస్థ ద్వారా చేనేతకార్మికులు మగ్గాల ఏర్పాటుకు ఆర్థికసాయమందించారు. ఈకాలనీలో రోడ్లు మట్టిరోడ్లకే పరిమితం కాగా డ్రేనేజి కాలువలు లేవు, అసలే లోతట్టు తెలికనేలలో ఈ కాలనీ ఏర్పాటైనందున చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు బురదమయమై కాలుపెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంటుంది. ఇళ్ళలోకి కూడా నీరు చేరుతుంది. సైడు కాలువలు లేనందున ఆనీరు పొంగి రోడ్లపైనే పారుతుంటాయి. 50 కుటుంబాల వారు ఉన్న ఈ కాలనీలో కనీస మౌళికవసతులు లేక కొందరు తిరిగి ఇతరప్రాంతాలకు నివాసాలు మార్చుకున్నారు. తమ కాలనీనుండి రోడ్డువెంబడి ఒక కిలోమీటరుదూరంలోని ఆత్మకూరు పట్టణానికి విద్యాభ్యాసం కోసం తమ పిల్లలు వెళ్ళడం అత్యంత ఇబ్బందిగా ఉంటుందని, ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని 15సంవత్సరాలుగా వారు కోరుతూనే ఉన్నా ఫలితం లేకపోయింది. గతంలో ఒక ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేయగా వారికి సౌకర్యంగా ఉండగా నూతన విద్యావిధానం అంటూ ఆ పాఠశాలను తీసివేశారు. గతంలో ఈ కాలనీ ఒక విచిత్ర పరిస్థితి ఎదుర్కొంటుండేది. కాలనీవాసుల ఓట్లు మాత్రం ఆత్మకూరు గ్రామ పంచాయతీలో ఉండేవి. కాలనీ మాత్రం నెల్లూరుపాళెం పంచాయతీలో ఉండేది. దాంతో వారి సమస్యలు నెల్లూరుపాళెంవారు పరిష్కరించాలంటే ఓట్లువేసి ఆత్మకూరు పాలకులను ఎన్నుకున్నందున వారే పరిష్కరించాలని నెల్లూరుపాళెం పంచాయతీ వారు అంటుండేవారు. అదేమాట ఆత్మకూరు పంచాయతీవారు కూడా చెబుతుండేవారు. 2012లో ఆత్మకూరు మున్సిపాలిటీగా ఏర్పడగా నెల్లూరుపాళెం పంచాయతీ కూడా ఈ మున్సిపల్ పరిధిలో చేరడంతో వీవర్స్‌కాలనీ కూడా మున్సిపాలిటీలో చేరింది. కానీ వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండగా కొంతమేరకు పరిష్కారమైంది. రోడ్లు, డ్రైనేజీ, పాఠశాల, కాలనీగృహాలకు మరమ్మత్తులు, చేనేతకు సంబందించి మరమగ్గాలను సమకూర్చడం తదితర సమస్యలు గురించి ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకోవాలని, పరిష్కార చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# జిల్లాలో లాడ్జీలు, హెూటల్లు ఆకస్మిక తనిఖీ





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ఆదివారం రాత్రి లాడ్జీలు, హెూటల్స్, డార్మెంటరీలు, గెస్ట్ హౌస్‌లు, రిసార్ట్‌లో రికార్డులు సీసీటీవీ, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ ఎన్ఓసి, జీఎస్టీ, ఎఫ్ఎస్ఎస్ ఏఐ లైసెన్స్ విజిటర్ ఐడి కార్డులను ఆకస్మికతనికి చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా స్థానికేతర పోలీసు అధికారులతో 77 ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యి, ఒక్కొక్క బృందంలో ఒక ఇన్‌చార్జ్ ఆఫీసర్, ఒక ఉమెన్ పీసీ, హెచ్‌జీతోపాటు మరో ముగ్గురు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా హెూటల్లు లాడ్జిల్లో 31 మాత్రమే ఫైర్ ఎన్ఓసి కలిగి ఉన్నవని, జీఎస్టీ సర్టిఫికెట్లు 34, ట్రేడ్ లైసెన్స్ 36, ఎఫ్ఎస్ఎస్ఏఐ 23, రిసెప్షన్ రికార్డులు 67, విజిటర్స్ మోనిటరింగ్ సిస్టం 31, సీసీటీవీ కెమెరాలు 59 హెూటల్లు, లాడ్జీలు మాత్రమే ఉన్నాయని కనుగొని లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు పబ్లిక్ సేఫ్టీని దృష్టిలో పెట్టుకొని చట్ట పరిధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి హెూటల్ నిర్వాహకులకు తెలియజేస్తూ ఏపీ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం సీసీ కెమెరాలు తప్పనిసరిగా అన్ని హెూటల్లు, లాడ్జిలలో ఏర్పాటు చేసుకోవాలని లేనిచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం లాడ్జిల్లో పోలీసులు ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి రాత్రి వేళల్లో లాడ్జిలలో వసతి చేసే వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. అంతేకాకుండా సంతపేట పరిధిలో ఓ లాడ్జిలో తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6 కేజీల గాంజా స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలియజేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఎవరైనా అనుమానాస్పదంగా అనిపిస్తే లాడ్జిల యజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు గాని లేదా డయల్ 112 గాని తెలియపరచాలని, నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# సోమిరెడ్డి చేతుల మీదుగా పెట్రోల్ బంకు ప్రారంభం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మరుపూరు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌పీ పెట్రోల్ బంకును ఆదివారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సోమిరెడ్డికి గ్రామ నాయకులు కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, కలిచేటి శ్రీనివాసులు రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వాహకులు సోమిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. పెట్రోల్ బంకు వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కోదూరు పెంచల భాస్కర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు యత్తపు వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, వెన్నపూస వెంకట రమణారెడ్డి, కందే నరసయ్య, ఆర్యవైశ్య నాయకులు గుర్రం మీరా మధు, పిన్నెల ప్రభాకర్, గ్రామ నాయకులు బత్తల శేషు రెడ్డి, బత్తల హరేందర్ రెడ్డి, అంతటి పెంచల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ లైట్లు ఏర్పాటుపై అదాని ఫౌండేషన్ సర్వే



**నెల్లూరు అర్భన్, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండలం కృష్ణపట్నం గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అదాని ఫౌండేషన్ ద్వారా సోలార్ లైట్లు ఏర్పాటు చేసే సందర్భంలో సమగ్రమైన సర్వే కార్యక్రమాన్ని ఫౌండేషన్ నిర్వాహకులు ఆదివారం గ్రామంలో చేశారు. స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్ తన సిబ్బందితో కలిసి సర్వే చేయడం జరిగింది. ప్రధానంగా గిరిజన గ్రామాల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అధికార పార్టీ నాయకులు రాగాల సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 16న కార్తీక వన భోజనం మహోత్సవంతం



**నెల్లూరు అర్భన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 16వ తేదీన మర్రిపాడులోని పీఎన్ఆర్ బృందావనంలో జరిగే కార్తీక వన భోజన మహెూత్సవానికి యాదవ సోదరులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా యాదవ భవన్ ట్రస్ట్ అధ్యక్షులు బొమ్మి నాగ కిషోర్ యాదవ్ పిలుపునిచ్చారు. సంఘం మండలంలోని అన్నీ గ్రామాల్లో ఉన్న యాదవ సోదరులను కలిసి ఆయన కార్తీక వన బోజన ఆహ్వాన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్తీక మాసంలో నిర్వహించే ఈ వన భోజన మహెూత్సవంలో యాదవులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని, సంఘటితంగా ఉండాలని ట్రస్ట్ అధ్యక్షులు కోరారు. ఈ సందర్భంగా గోపూజ, ఉసిరి చెట్టు పూజ, శివలింగ పూజ మొదలైన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, పీలం సురేష్ యాదవ్, హరిబాబు యాదవ్, యాదవ సోదరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న భక్తులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని గంగమ్మ తల్లికి యాదవుల సంఘం కమిటీ ఆధ్వర్యంలో గంగమ్మ దేవతకు పొంగళ్ళు కార్యక్రమం ఘనంగా పెద్ద గొల్ల చేతుల మీదుగా గంగమ్మ తల్లికి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా యాదవులు అందరూ కూడా అమ్మవారికి పొంగళ్ళు పెట్టుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు సేకరించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చేటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా ఏర్పాటు చేశా రు. అనంతరం మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ గంగమ్మ తల్లికి దర్శించుకొని ముక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ బోలిగర్ల శివకుమార్ యాదవ్ కొండాపు మోహన్‌రావు, బులిగర్ల పెంచలయ్యయాదవ్, సాంబయ్య యాదవ్, అనిల్ కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులను వినియోగించాలని బీజేపీ ప్రచారం



**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలపేటలో స్వదేశీ వస్తువుల కొనుగోలుపై అవగాహన కార్యక్రమన్ని బీజేపీ నేతలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులు కొనుగోలు కొనుగోలు చేయడం వలన దేశ ఆర్థిక శక్తి బలోపేతం అవుతుందని ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని బీజేపీ కార్యకర్తలు ప్రారంభించారు. మన దేశం ఏ రంగంలోనూ ఇతర దేశాల మీద ఆధారపడకుండా బలమైన శక్తిగా మారడం కోసం స్వదేశీ వస్తువులు కొనుగోలు తోడ్పడుతుంది. స్వదేశీ పరిజ్ఞానంతో దేశ ఆర్థిక శక్తి పెరగడమే కాకుండా ఉపాధి ఉద్యోగాలు వలన పేదరిక నిర్మూలన జరుగుతుందని ప్రజలకు వివరించారు. స్వదేశీ వస్తువుల ఆవశ్యకతను వివరిస్తూ ప్రతి ఇంటికి స్వదేశీ స్టిక్కర్ను అతికించారు. స్వదేశీ విధానం ద్వారా ఆత్మ నిర్భయ భారత్ ఏర్పడుతుందని కార్యకర్తల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.సురేందర్ రెడ్డి, కందికట్ల రాజేశ్వరి, మిడతల రమేష్, చిత్తతురు పద్మావతి, అల్లూరు నాగేంద్ర సింగ్, మురగ నరేష్ కుమార్, కందుకూరు శివకుమార్, ఏవి సుబ్బయ్య, మనో శ్రావ్య, చిట్టిబాబు, టి.శ్రీనివాసరావు, రంగ రాజన్, సృజన, ఆదినారాయణ, పెండ్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### కోమటిగుంట రాజుపాలెం పంచాయతీని

# ఒకే మండలంలో చేర్చాలని డిమాండ్



- అల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యునైటెడ్ ఫోరమ్
- గత 60 సంవత్సరాల నుండి గ్రామస్తులు పోరాటం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాకు న్యాయం చేయాలి
- గ్రామస్తులకు న్యాయం చేసే వరకు పోరాటం ఆగదు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం కోమటిగుంట రాజుపాలెం పంచాయతీలోని అరుంధతి వాడలో రెండు పంచాయతీలు, రెండు మండలాలుగా భౌగోళిక స్వరూపం ఉండడంతో గత 60 సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యునైటెడ్ ఫోరమ్ జాతీయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు దేగా రవి రాఘవేంద్ర, వేగూరు విజయ్ అంబేడ్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోమటిగుంట రాజుపాలెంలోని అరుంధతి వాడలోని సుమారుగా 100 కుటుంబాలు రాపూరు మండలం, వేపినాపి పంచాయతీలో కలిసి ఉన్నాయి. గోనునరసాయపాలెం అరుంధతీయవాడకు ప్రక్కనే ఉన్న కోమటిగుంట రాజుపాలెం వుంది. వాస్తవంగా ఆ పంచాయతీలో అరుంధతీయవాడ ఉండాలి, కానీ వేపినాపి వారు రాజకీయ స్వార్థం, ఓట్ల, రాజకీయ లబ్ధికోసం గోనునరసాయపాలెంలో కలుపుకోవడం జరిగింది. అప్పటినుండి కష్టాలు ప్రారంభమయ్యాయని, 8 కిలోమీటర్ల దూరం ఉండడంతో సర్పంచ్‌ని సమస్యలపై కలవాలంటే వారు అందుబాటులో ఉండరని, వారు నెల్లూరులో కాపురం ఉంటూ.. గ్రామస్తులకు అందుబాటులో ఉండరని వాపోయారు. గ్రామస్తులు వేపినాపి గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు మార్గంలో తెలుగుగంగ కాలువ, దట్టమైన అడవి ఉండటంతో అడవి జంతువుల కారణంగా అనేక ప్రమాదాలు నుండి తప్పించుకోవాల్సి వస్తోందన్నారు. ఇలాగే ఎన్నో కష్టాలు, బాధలు పడుతున్న తమ పంచాయతీని కోమటిగుంట రాజుపాలెం పంచాయతీలోనే కలపాలని అరుంధతీయ కాలనీవాసులు తీర్మానం చేశారు. లేని పక్షంలో స్థానిక ఎన్నికలు, పార్లమెంట్, శాసన సభ ఎన్నికలు బహిష్కరించి ఎవ్వరికి ఓటు వెయ్యకుండా.. ఓటు నిరాకరణ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరమ్ నాయకులు కె.దయాకర్, కే.వేమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెగా టాలెంట్ టెస్ట్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ఈ సుబ్రహ్మణ్యనవోదయ ఎంసెట్ సైనిక శిక్షణ అకాడమీ ఆధ్వర్యంలో మెగా టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ బి.సురేంద్ర రాజ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మెగా టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించగా సుమారు 350 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజు మాట్లాడుతూ.. అత్యుత్తమైన విద్యను అందించుకోవడానికి విద్యార్థులకు అధునాతనమైన సాంకేతిక విద్యను అందించేందుకు మా సంస్థ ముందుంటుందని అందులో భాగంగానే మా విద్యాసంస్థల ద్వారా మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం గొప్ప శుభ పరిణామన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థికి ఉచిత విద్యను అందిస్తామని రెండవ స్థాయి బహుమతి పొందిన వారికి 70శాతం మూడో పొందిన వారికి 50శాతం నాలుగో బహుమతి పొందిన వారికి 25శాతం ఐదో బహుమతి పొందిన వారికి 20శాతం రాయితీ కల్పిస్తామన్నారు అలాగే ఆరు నుండి 10 స్థాయిల్లో విజేత లేని వారికి 15శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా హాజరైన ప్రతి ఒక్కరికి పెన్ను ప్యాడ్ పెన్సిల్ అందజేసినట్లు ఆయన తెలిపారు భవిష్యత్తులో మా సంస్థద్వారా విద్యార్థులకు అత్యుత్తమమైన శిక్షణ అందించి వారికి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### మానవత్వం చాటుకున్న కండెక్టర్

## పోగొట్టుకున్న పర్సు అప్పగింత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీబస్సులో ఆదివారం ఒక ప్రయాణీకురాలు తన పర్సును పోగొట్టుకుంది. బస్సులో కండక్టర్ జయరామిరెడ్డి బస్సులో ఆపర్సును గుర్తించి స్వాధీనం చేసుకొని బస్టాండు కంట్రోల్‌పాయింట్‌లో ఎన్ఎస్‌రెడ్డికి అందజేశాడు. అందులో 3664రూపాయల నగదు ఉంది. పర్సుకు సంబంధించిన వ్యక్తి వచ్చి తగిన ఆధారాలు తెలుపగా ఆన్‌డ్యూటి ఏడిసి ఆధ్వర్యంలో ఆ వ్యక్తికి పర్సును స్వాధీనం చేశారు. కండక్టర్ నిజాయితీకి బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

## కొండ్లపూడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, నెల్లూరు రూరల్ మండలం, కొండ్లపూడి గ్రామం గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం కొండ్లపూడి గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు పుచ్చలపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, నెల్లూరు జిల్లా పంచాయతీ రాజ్ విభాగ సెక్రెటరీ వేమిరెడ్డి హరి శివారెడ్డి, కొండ్లపూడి గ్రామ నాయకులు మద్దాల సుబ్బారెడ్డి, ఏకుల జనార్ధన్, షేక్ చాన్ బాషా, మద్దాల వేణుగోపాల్ రెడ్డి, పసుపులేటి సుధాకర్, త్రిమూర్తి, నాగేశ్వరరావు, బట్ట ఇసాక్, షేక్ ఖాదర్ బాషా, బెల్లం శుభ నర్సారెడ్డి, దేవరాయపల్లి మస్తానయ్య, తోటపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా అన్నపురెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండల విద్యా వనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న అన్నపరెడ్డి ధర్మారెడ్డి డేటా ఎంట్రీ ఆపరేటర్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు అన్నపరెడ్డి ధర్మారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ తనపై నమ్మకంతో నెల్లూరు జిల్లా నుండి తనను రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా ఎన్నుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. నా మీద నమ్మకంతో ఈ పదవి ఎన్నుకున్న రాష్ట్ర డేటా ఎంట్రీ ఆపరేటర్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి కార్తీక దీప శోభ



**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు ఆదివారం ఉదయం నుండి శ్రీవారి దర్శనం చేసుకు న్నారు. కార్తీక మాసంలో శివుడు, శ్రీని వాసుడు ఇరువురికి ప్రీతికరం. భక్తులు భారీగా తరలి వచ్చి ఉదయం నుండి కార్తీక దీపాలు వెలిగించి శ్రీవారిని స్మరించుకున్నారు. అనంతరం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి శ్రీవారిని దర్శించి తరించారు. ఆలయం వారు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి వారికి తీర్థప్రసాదాలు ఆందించారు.

## లోక్ అదాలత్ చట్టానికి 38 ఏళ్ళు



**కావలి, మేజర్‌న్యూస్ :** 1987 నవంబర్ 9న కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన న్యాయ సేవ అధికారికమైన చట్టాన్ని తీసుకురావడం జరిగిందని లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి తెలిపారు. దీని ద్వారా కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు అప్పిలేని అంతిమ తీర్పులను ఈ చట్టం ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కక్షిదారులు ఖర్చు కాలయాపన లేని సత్వర న్యాయం ఈ లోక్ అదాలత్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలకు, పేదవారికి ఉచిత న్యాయం సహాయం న్యాయ సలహాలు న్యాయమూర్తులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ న్యాయ సేవ అధికారిక చట్టం వచ్చి 38 ఏళ్ళు అయిన సందర్భంగా ప్రతి ఒక్కరూ న్యాయవ్యవస్థపై అవగాహన పెంచుకొని లోక్ అదాలత్ ద్వారా న్యాయ సహాయం పొంది న్యాయవాదులు పౌర సంస్థలు ఈ లోక్ అదాలత్ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలని కోరారు.

## ఘనంగా టీడీపీ మహిళ నాయకురాలు కుమారి జన్మదినం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగు మహిళ నాయకురాలు కుమారి జన్మదినం సందర్భంగా ఊరుదురులో బొజ్జల బృందమ్మ తెలుగు మహిళలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కోటి సంతకాలు సేకరణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను



ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం ఏర్పేడు మండలం ఏర్పేడు గ్రామంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మొహన్‌రెడ్డి, గాదె రాజేశ్వరి, చింత బాలప్రసాద్ యాదవ్, లోకనాథరెడ్డి, సీతారామిరెడ్డి, చెంగల్రాయులు, ప్రభు, లోకేష్‌యాదవ్, రాజులపాలెం రమేష్, శేఖర్‌రెడ్డి, జల్లి రమణయ్య, అంజిమేడు శివ, చిందేపల్లి సుమన్, పెంచలరెడ్డి, నల్లపాలెం సాంబయ్య, శీను, వీరయ్య పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య శిబిరం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని కీలపట్ల గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నుండి మధ్యాహ్నం 1గంట వరకు క్రిష్ణమ్మగారి జీవన ధార ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీలపట్ల హైస్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడమైనది. వైద్య శిబిరంలో డాక్టర్ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ డిప్యూటీ సివిల్ సర్జన్. ఏరియా



హాస్పిటల్ .డాక్టర్ సావిత్రి, జనరల్ ఫిజీషియన్.డాక్టర్ రాజేష్, డెంటల్ సర్జన్.డాక్టర్ ఎం గురు వినుష్,పాల్గొని వైద్య సేవలు అందించారు. 200మందికి షుగర్ పరీక్షలు.బిపి, పరీక్షలు నిర్వహించి వైద్యులు వైద్య సేవలు అందించారు. వారందరికీ వైద్య సేవలు అందిస్తూ మందులను ఉచితంగా అందజేశారు. ఉచిత వైద్య శిబిరంలో విచ్చేసినటువంటి వైద్య నిపుణులను వారు అందించినటువంటి వైద్య సేవలకు గుర్తించి క్రిష్ణమ్మగారి జీవన ధార ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు క్రిష్ణమ్మగారి జనార్ధన్, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కీలపట్ల హైస్కూల్ వారు సహకరించినందుకు హైస్కూల్ హెచ్‌ఎంకు, హిందీ టీచర్ చంద్రయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సేవలు అందించినటువంటి సభ్యులు ఫార్మసిస్ట్ నిరుపమ, అరుణ, ప్రసన్న, సుకన్య, నిర్మల్, మంజుల, శక్తి, నాగేంద్ర, కిరణ్, జగన్నాధం, ఎన్టీఆర్ ప్రసాద్, వెంకటరమణ, గంగాధర్, మనోహర్, జీ వి రమణ, హేమగిరి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సాఫ్ట్వేర్‌తో మెరుగైన అభివృద్ధి: సీపీఓ దేవికుమారి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక సమాజంలో ప్లానింగ్ విభాగంలో




నూతనంగా ప్రవేశపెట్టిన సాఫ్ట్వేర్ నైపుణ్యతను పెంచుకోవడంతో మెరుగైన అభివృద్ధి సాధించవచ్చుని, ప్రతిఒక్కరూ నూతన సాఫ్ట్వేర్ నైపుణ్యతను పెంపొందించుకోవాలని తుడా సీపీవో దేవికుమారి పిలుపునిచ్చారు. ది అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ (టేప్) ఆధ్వర్యంలో టేప్ కార్యాలయంలో ఆదివారం లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్‌పీ)పై అవగాహన సదస్సు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆమె విచ్చేసి ప్రసంగించారు. ప్లానింగ్స్ విభాగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న టెక్నాలజీని అందబుచ్చుకొని తద్వారా పనులను మరింత మెరుగు పరుచుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం సాఫ్ట్వేర్లో నైపుణ్యత కలిగిన ఎల్టీపీ సందీప్, వంశీలు సాఫ్ట్వేర్లో వచ్చిన మార్పులను కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టేప్ చైర్మన్ టి.వెంకటేష్ బాబు, ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు బంగారయ్య, శివశంకర్రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేష్, సురేష్, సభ్యులు వసంతరావు, కిషోర్, రఘురామిరెడ్డి, అధిక సంఖ్యలో ఎల్టీపీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం గ్రామపంచాయతీ ఊటువంక గ్రామానికి చెందిన హరికృష్ణ భార్య భార్గవి (35) అక్టోబర్ 30వ తారీఖు సాయంత్రం ఐదు గంటల పైబడి ఇంటిలో నుండి వెళ్ళిపోయినది, కే.భార్గవి అను ఆమెకు ఇద్దరు పిల్లలు కలరు, ఆమె భర్త హరికృష్ణ కుటుంబీకులు, వారి బంధువుల ఇండ్లకు స్నేహితులు ఇండ్లకు వెళ్లి వెతికి ఆచూకీ లభ్యం కానందున నిన్నటి దినము భర్త హరికృష్ణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయం క్లుప్తంగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ టి.ప్రసాద్ తెలియజేసినాడు, ఎస్సై ప్రసాద్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులకు తెలియజేయగా సీఐ ఆదేశాల మేరకు ఎస్సై కేసు దర్యాప్తు చేసి కేసు నమోదు చేయడం జరిగినది.

# బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ : ఎంపీపీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ చేస్తున్నారని కూటమి ప్రభుత్వానికి పాలన చేతకాక వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న అసమర్థ కూటమి ప్రభుత్వాన్ని కోటి సంతకాల కార్యక్రమం ద్వారా నిలదీద్దామంటూ మండల ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆదివారం నాయుడుపేట మండల పరిధిలోని కూచివాడ, చిలమత్తూరు గ్రామాల్లో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, మండల అధ్యక్షులు ఒట్టురు కిషోర్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.



ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య, విద్యను దూరం చేసే కుట్రకు కూటమి సర్కార్ తెరలేపిందని ఈ కుట్రను కోటి సంతకాలతో తిప్పి కొట్టాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శంకరయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, రాయపు చిన్నయ్య, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చెవిరెడ్డి జన్మదిన వేడుకలు

**ఆశ్రమాల్లో అన్నదానం, ఆలయాల్లో పూజలు**

**పాకాలలో జరిగిన జన్మదిన వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**

**చంద్రగిరిలో 53 కేజీల భారీ కేక్ కట్‌చేసిన హర్షిత్‌రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి మండల కేంద్రంలో జన్మదిన



వేడుకలను నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున అక్కడకు హాజరై చెవిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. హ్యాపీ బర్త్‌డే టు చెవిరెడ్డి అన్న.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాకాల మండలంలో జరిగిన చెవిరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనగా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలాల పరిధిలో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీకి చెందిన పార్టీ నేతలు ఆలయాల్లో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టడంతో పాటు కేక్‌కట్ చేసి అన్నదానం నిర్వహించారు. చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, రామచంద్రాపురం మండల కేంద్రాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు తమ అభిమాన నాయకుడు చెవిరెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రగిరి మండలంలోని టవర్‌క్లాక్ వద్ద 53కేజీల భారీ కేక్‌ను మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి చేతులు మీదుగా కట్ చేయించారు. అనంతరం చెవిరెడ్డి జన్మదినంను పురస్కరించుకుని బస్టాండులో అన్నదానం నిర్వహించారు. ఆ తరువాత పాకాలలోని ఆర్టీసీ బస్టాండు వద్దనున్న బీఆర్ అంబేద్కర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిల విగ్రహాలకు పూలమాల వేసిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆ తరువాత చెవిరెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. చెవిరెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరిలో జరిగిన జన్మదిన వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ కుసుమకుమారి, మాజీ నరసింగాపురం సింగల్ విండో బ్యాంక్ చైర్మన్ చంద్రమౌళి రెడ్డి, రామిరెడ్డిపల్లి సర్పంచ్ కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు మాధవరెడ్డి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జడ్పీ బాయ్స్ హైస్కూల్ శత దినోత్సవం వేడుకలకు సన్నద్ధం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం జెడ్పి బాయ్స్ హై స్కూల్ శత వార్షికోత్సవం వే డుకలు విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులు సమావేశం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఆర్పీ బిఎస్ జెడ్పి బాయ్స్ హైస్కూల్ ఇప్పటికీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం 104 వసంవత్సరం జరుగుతున్న తరుణంలో ఈ శత దినోత్సవ వేడుకలు జరుపుకొనుటకు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, పురుషోత్తం, గోపాలకృష్ణ, రామచంద్రయ్య, రంగయ్య, చిట్టిబాబు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. 2026వ సంవత్సరంలో 100 సంవత్సరాలు వేడుకలు జరుపుకొనుటకు ప్రస్తుత తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ద్వారా తదుపరి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య మాట్లాడుతూ నేను ఈ స్కూల్ విద్యార్థిని, ఇప్పుడు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేయడం సంతోషంగా ఉందని, నా స్కూలుకు నా ఆధ్వర్యంలో మీఅందరి సహకారంతో శతదినోత్సవాలు వేడుకలు జరుపుకొనుటకు నిశ్చయించడం, గత 100 సంవత్సరాల అందుబాటులో ఉన్న పూర్వవిద్యార్థుల యొక్క సహకారంతో పైకార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కీసరం పరంజ్యోతి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కీసరం పరంజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చిత్తూరులో షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో




భాగంగా చిత్తూరు జిల్లా సంఘం ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడుగా డాక్టర్ కీసరం పరంజ్యోతి, గౌరవ అధ్యక్షులుగా నాగరాజు, స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా బాబు, ప్రధాన కార్యదర్శిగా చిట్టిబాబు, కోశాధికారిగా విజయ్, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, వేలయుధం, సంయుక్త కార్యదర్శిగా పవన్ కుమార్, వెంకటేశులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆదాం, మాధవన్, వజ్రవేలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం

# నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్, కమిటీ సభ్యుల అభినందన సభలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వారి సతీమణి కోటంరెడ్డి సుజిత, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తండ్రీ, కుమారుడు చైర్మన్లుగా అవ్వడం దేవస్థానం చరిత్రలో ఇదే ప్రథమం అని తెలియజేశారు. అలాగే ఆ దేవుడి ఆశీస్సులు ఉంటేనే ట్రస్ట్ బోర్డు సభ్యులు అవుతారు అని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నరసింహ కొండ దేవస్థానం అభివృద్ధికి 10కోట్ల రూపా యలు నిధులు ఇస్తామని మాట

## నూతన చైర్మన్‌గా ఇందుపూరు అచ్యుత శంకర రెడ్డి

ఇచ్చారు. కార్యరూపం దాల్చేదానికి మీ శానసభ్యుడిగా శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే నెల్లూరు జిల్లా కేంద్రంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఏకధాటిగా ఒకటికి మూడు సార్లు భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అయ్యాను అంటే ప్రజల ఆశీస్సులు, నాయకుల, కార్యకర్తల కష్టం, నరసింహస్వామి ఆశీస్సులతోనే అని తెలియజేశారు. అలాగే పొట్టేపాళెం కలుజుపై బ్రిడ్జి కి అతిత్వరలోనే శంకుస్థాపన చేసి రికార్డు స్థాయిలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. టీడీపీ జెండా పట్టుకొని మోస్తున్న ప్రతి నాయకుడి, కార్యకర్త గౌరవం కాపాడుతామని పేర్కొన్నారు. అనంతరం వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నూతన చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర రెడ్డి ప్రమాణ స్వీకారం వేదగిరిలోని (నరసింహ కొండపై) స్వామివారి సన్నిధిలో వేడుకగా జరిగింది. చైర్మన్ ప్రమాణస్వీకారం అనంతరం పెద్ద ఎత్తున విచ్చేసిన కూటమి నేతలు, కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు చైర్మన్ అచ్యుత శంకర్ రెడ్డిని శాలువాలు కప్పి, బొకేలు అందజేసి అభినందనలతో ముంచెత్తారు. కార్యక్రమం అనంతరం దాదాపు గంటపాటు ప్రజలు పెద్ద ఎత్తున చైర్మన్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, దేవస్థానం ఈఓ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేట్‌పరం చేయడం దుర్మార్గం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటుపరం చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమని, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా తాము ఈవిషయమై ఉద్యమిస్తున్నామని, ప్రజాభిప్రాయసేకరణకు సంతకాలను సేకరిస్తున్నామని ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఆదివారం ముమ్మరంగా సంతకాలసేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో వెళ్ళి ప్రజలకు ఈఅంశం గురించి వివరించి వారినుండి సంతకాలను సేకరించారు. వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపుతో స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో 8వవార్డు పరిధిలో పార్టీ ఇన్‌చార్జ్ ఇందూరు సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగులపాటి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటుపరం చేస్తే పేదమెరిట్ విద్యార్థులు వైద్యవిద్యకు దూరం కాగలరని, పేదప్రజలు వైద్యసేవలకు దూరం కాగలరని పేర్కొన్నారు. పేదవర్గాలకు వైద్యవిద్య చదువుకునే అవకాశం, వైద్యసేవలు పొందే అవకాశం కోసం తమ అధినేత వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి 17మెడికల్ కళాశాలలను మంజూరు చేయించారన్నారు. వాటిని ప్రజలకు దూరంచేసే దుర్మార్గపు ఆలోచనలో కూటమి ప్రభుత్వం పూనుకుందన్నారు. ప్రభుత్వం చెప్పే పిపిపి విధానంవలన ప్రజలకు ఒనగూరేదేమీ ఉండబోదని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పార్టీ చేపట్టిన కోటిసంతకాల ఉద్యమానికి ప్రజలనుండి విశేషస్పందన లభిస్తుందని ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రయాసతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెడికల్ కాలేజిలను తీసుకొస్తే వాటిని పీపీపీ అంటూ సరికొత్త రాగంతో ప్రవేటుపరం చేయబూనడం అత్యంత విచారకరమని నాగులపాటి పేర్కొన్నారు. ప్రజలనుండి



కోటిసంతకాల ప్రజాభిప్రాయాన్ని తమ అధినేత అధ్వర్యంలో గవర్నర్‌కు అందజేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకోవాలని, పేదవర్గాలకు వైద్య విద్యను, వైద్యసేవలను అందుబాటులో ఉండేలా చూడాలని, లేదంటే తము ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని నాగులపాటి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ బూత్‌కమిటీ అధ్యక్షుడు బత్తిన నారాయణరెడ్డి, పట్టణ రైతువిభాగం అధ్యక్షుడు జెట్టి కృష్ణారెడ్డి, నాయకులు బత్తిన చినసుబ్బారెడ్డి, ములుమూరు కామాక్షిరెడ్డి, కొల్లుకుదురు అశోక్‌రెడ్డి, పట్టణ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చింతలపల్లి వెంకటేశ్వర్లురెడ్డి, వైసిపి నాయకులు ఏటూరు శ్రీనివాసులురెడ్డి, ఇందూరు నాగేంద్రరెడ్డి, పందిపాటి వెంకటేశ్వర్లురెడ్డి, వంశీరెడ్డి, మెట్టా కోటారెడ్డి, పల్లంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, రామిరెడ్డి కిషోర్‌రెడ్డి, ఏటూరు చినపెంచలరెడ్డి, పందిపాటి పవన్‌కుమార్‌రెడ్డి, రామిరెడ్డి గోపాల్‌రెడ్డి, చిట్టమూరు మోహన్‌రెడ్డి, నాగులపాటి పవన్‌కుమార్‌రెడ్డి, అల్లారెడ్డి అఖిల్‌రెడ్డి, మహిళా నాయకులు కారెంపూడి ఆదెమ్మ, అల్లారెడ్డి శ్రీదేవమ్మ, అల్లారెడ్డి సుసీలమ్మ, బత్తిన లక్ష్మి, బత్తిన సుప్రజ, షేక్ అమీనా, పలువురు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మూలస్థానేశ్వరునికి లక్ష బిల్వార్చన





**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం ఆదివారం స్వామి వారి జన్మనక్షత్రం ఆరుద్రా నక్షత్రం పర్వదినాన దేవస్థానం నందు ఉదయం 10 గంటలకు కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో స్వామి వారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం, పూలంగిసేవ విశేషంగా నిర్వహించారు. లక్ష బిల్వార్చన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెళ్లూరు నంద కిషోర్ రెడ్డి, సుధ, శ్రీ పెల్లెటి మనోజ్ కుమార్‌రెడ్డి, శ్రీనితలు వ్యవహరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## రెడ్ల ఐక్యవేదిక కార్తీక వనభోజనం మహోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పరిధిలోని చింతారెడ్డిపాలెం విహాన్ ఆగ్రో ఫార్మ్స్‌లో రెడ్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్తీక వనభో జన మహోత్సవాన్ని ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి హాజరయ్యారు. రెడ్ల ఐక్యవేదిక అధ్యక్షుడు నిర్మల నరసింహారెడ్డి, కార్యదర్శి ప్రతాపరెడ్డి, శక్తి గ్రాఫిక్స్ మల్లికార్జున్‌రెడ్డిలు మాట్లాడారు. రెడ్లు ఐక్యంగా తమ హక్కుల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ ఒకచోట సమావేశమై కార్తీక వనభోజన కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అనంతరం ప్రముఖులను, డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైటెక్ ఫార్మా రమణారెడ్డి, ద్వారం వేణుగోపాల్ రెడ్డి, కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి హరినారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూలస్థానేశ్వర స్వామి వారి ప్రాకారోత్సవం



**నెల్లూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయం నందు కార్తీక మాసం సందర్భంగా ఆదివారం భక్తులు విశేషంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు. ఉదయం స్వామి వారికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి అమ్మవార్ల ప్రాకా రోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులకు దేవస్థానం వారు తీర్ధ ప్రసా దాలు అందించారు. నేడు కార్తీక మాసం మూడవ సోమవారం అయినందున భక్తులు భారీగా తరలివస్తారని, వారికి తగిన ఏర్పాట్లు కూడా చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## బోగోలులో కోటి సంతకాల సేకరణ

**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో బోగోలులో స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు మద్దిబోయిన కీర్తన ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బోగోలు మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కీర్తన మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని సంతకాల సేకరణలో అర్థం అవుతుందని ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయుటకు వ్యతిరేకిస్తున్నారని ఇకనైనా ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి మంచి నిర్ణయాలు తీసుకోవాలని ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

